RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 303 | శుక్రవారం 13 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 303 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 FRIDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00




## మళ్లీ గెలిపిస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తాం: కేజ్రీవాల్ హామీ




న్యూఢిల్లీ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని తిరిగి గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు నెలకు రూ.2,100 ఇస్తామని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడ్డాయి. ఈ క్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు హామీలను ఇచ్చింది. తాజాగా మహిళలకు రూ.2,100 ఇస్తామని తెలిపింది. ఈ మొత్తాన్ని నేరుగా మహిళ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి అతిశీతో కలిసి అరవింద్ కేజ్రీవాల్ నేడు ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చామని, అయితే కొంతమంది మహిళలు తన వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా ఈ మొత్తం సరిపోదని చెబుతున్నారని తెలిపారు. వారి అభ్యర్థన మేరకు పద్దెనిమిదేళ్లు నిండిన మహిళలకు రెండింతల కంటే ఎక్కువ పెంచినట్లు తెలిపారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్...

## సీఎం చంద్రబాబు ఆదేశాలు





అమరావతి: ఏపీలో పెన్షన్ల పంపిణీ, లబ్ధిదారులపై ఇవాళ అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు ఇస్తున్నారు. ఉదయం జరిగిన సెషన్ లో పెన్షన్ల లబ్ధిదారుల్లో అనర్హుల ఏరివేత, ఇతర మార్పులు సూచించిన చంద్రబాబు, అనంతరం తల్లితండ్రులు లేని చిన్నారులకు సైతం పెన్షన్లు ఇవ్వాలని కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో వీరికి పెన్షన్లు లభించడం లేదు.తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛను ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఇవాళ కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ ల సమావేశంలో ఈమేరకు ఆయన సూచించారు. ఇక రాష్ట్రంలో 3 నెలల్లో అన్నార్హులను గుర్తించి పింఛను కల్పించాలని స్పష్టం చేశారు. ఆ తరువాత కూడా ప్రతి ఏడాది అన్నార్హుల జాబితాను అప్‌డేట్ చేయాలని సూచించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అన్నార్హులకు పింఛను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.రాష్ట్రంలో కరోనాలో తల్లితండ్రులు కోల్పోయిన చిన్నారులకు గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వాలు పలు రకాలుగా సాయం చేసాయి. వారిని ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు విద్యాభ్యాసం విషయంలోనూ సాయం చేసాయి. అయితే ఇంకా చాలా మందికి ఈ సాయం అందలేదు. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు కలెక్టర్లను వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో విధివిధానాలు రూపొందించబోతున్నారు.

**నాలెడ్జి సొసైటీ లక్ష్యానికి లోబడి విద్యావ్యవస్థలో మార్పులు రావాల్సి ఉంది: సీఎం చంద్రబాబు**

అమరావతి: నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రేడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

## ఛత్తీస్ గఢ్ లో మరోసారి కాల్పుల మోత... 12 మంది మావోయిస్టుల మృతి



న్యూఢిల్లీ : ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ కు మరోసారి భారీ నష్టం జరిగింది. ఇవాళ జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోలకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. నారాయణపూర్, దంతెవాడ, జగదల్ పూర్, కొండగావ్ జిల్లాల్లో నేడు భద్రతా బలగాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ లో భాగంగా కూంబింగ్ నిర్వహించాయి. ఈ నేపథ్యంలో, తెల్లవారుజామున 3 గంటలకు భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు కూడా కాల్పులు ప్రారంభించాయి.ఈ ఎన్ కౌంటర్ లో ఇప్పటిదాకా 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# చంద్రబాబు గారి అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్ధరహితం: షర్మిల

**ఏపీలో కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తి**


**ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ షర్మిల విమర్శలు**

**ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఫైర్**



అమరావతి: ఏపీలో కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నేతృత్వంలోని చంద్రబాబు గారి అర్ధ సంవత్సర పాలన పూర్తిగా అర్థ రహితమని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలకు ఈ ఆరు నెలల్లో దిక్కులేదు... మేనిఫెస్టోలో పేర్కొన్న 60 హామీలు పత్తా లేవని విమర్శించారు. "సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారు. 3 వేల నిరుద్యోగ భృతి ఎక్కడ? 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు... ఇచ్చారా? అని అడుగుతున్నా. చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇస్తామని పంగనామాలు పెట్టారు. రైతుకు రూ.20 వేలు ఇస్తామంటూ ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ పథకంలా మార్చేశారు. ప్రతి మహిళకు రూ.1500 అన్నారు... ఈ ఆడబిడ్డ నిధి అడ్రస్ లేదు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం అన్నారు... ఎప్పట్నించో చెప్పమంటే పండుగలు, పబ్బాలు పేర్లు చెబుతున్నారు. జూన్ 12న తొలి సంతకం డీఎస్సీ ఫైల్ పై పెట్టారు... ఇప్పటికీ నోటిఫికేషన్ కు దిక్కులేదు. ఉచిత ఇసుక పథకంలో ఉచితం కనిపించడం లేదు. చంద్రబాబు 2014 నుంచి 2019 వరకు మొదటి ఐదేళ్లు అరచేతిలో వైకుంఠం చూపించారు. ఇప్పుడు మళ్లీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారు. ఈ ఆరు నెలల్లో రూ.17,500 కోట్ల భారాన్ని జనం నెత్తిన వేశారు. నాణ్యమైన మద్యం అంటూ ధరలు పెంచారు. ఎన్నికల హామీలపై ప్రశ్నిస్తే... రాష్ట్రం వెంటిలేటర్ పై ఉందని చంద్రబాబు ఇప్పటికీ అదే చెబుతున్నారు. వైసీపీ వాళ్లు ఐదేళ్లు అడవి పందుల్లా మేశారని, అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టాలని అంటున్నారు. నిజమే... వైసీపీ వాళ్లది దోపిడీ పాలన, దొంగల పాలన... అందుకే జనాలు బుద్ధి చెప్పారు. మీరేదో ఉద్ధరిస్తారని కదా ప్రజలు మీకు పట్టం కట్టింది... మరి మీరు చేస్తున్నదేమిటి? ఈ ఐదేళ్లూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీల గురించి ఆలోచించరా? గత సర్కారు తప్పులను ఎత్తిచూపుతూ ఈ ఆర్నెల్లు కాలయాపన చేశారు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు గారూ! హామీలను అమలు చేయకుండానే, ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేసేలా చూడండి" అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## దేశంలో గుడి-మసీదు వివాదాలకు సుప్రీం బ్రేక్-కీలక ఆదేశాలు..!



న్యూఢిల్లీ : దేశంలో రామజన్మభూమి వివాదం తర్వాత కేంద్రం తీసుకొచ్చిన ప్రార్ధనా స్థలాల పరిరక్షణ చట్టం అమల్లో ఉన్నా దాన్ని ఉల్లంఘించి స్థానిక కోర్టులు మందిరం-మసీదు వివాదాలపై ఇష్టారాజ్యంగా ఆదేశాలు ఇస్తున్న వ్యవహారంపై సుప్రీంకోర్టు స్పందించింది. ప్రార్ధనా స్థలాల పరిరక్షణ చట్టం ప్రకారం 1947లో దేశానికి స్వాతంత్రం వచ్చే నాటికి ఉన్న ప్రార్ధనా స్థలాలను ఎలాంటి మార్పులు చేయకుండా పరిరక్షించాల్సి ఉంది. కానీ స్థానిక కోర్టులు ఇస్తున్న ఆదేశాలు, సర్వేలతో దీనికి భంగం కలుగుతోందని సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.వీటిపై విచారణ చేపట్టిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు పీవీ సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ట్రయల్ కోర్టులను వారి మతపరమైన స్వభావాన్ని వివాదాస్పదం చేసే కేసులలో ప్రస్తుత మతపరమైన నిర్మాణాలకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు జారీ చేయవద్దని లేదా సర్వేలు చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రార్ధనా స్థలాల చట్టం 1991కి ఉన్న రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారిస్తున్న సుప్రీంకోర్టు బెంచ్..చట్టాన్ని సవాలు చేసే పిటిషన్లను విచారించి పరిష్కరించే వరకు అటువంటి నిర్మాణాల మతపరమైన స్వభావానికి సంబంధించి కొత్త వాజ్యాలు నమోదు చేయరాదని ట్రయల్ కోర్టుల్ని ఆదేశించింది. సుప్రీంకోర్టులో ప్రార్ధనా స్థలాల చట్టంపై విచారణ జరుగుతున్నట్లు కింది కోర్టులు ఇలా ఇష్టారాజ్యంగా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది.ప్రార్ధనా స్థలాల చట్టం రాజ్యాంగ బద్ధత విషయంలో కేంద్రం ఇంకా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాల్సి ఉంది. దీనిపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. 1991 చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై స్పందించేందుకు తనకు సమయం కావాలని అన్నారు. దీంతో నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రస్తుతం యూపీలోని సంభాల్‌లో ఉన్న షాహీ జామా మసీదు, వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదు, మథురలోని షాహీ ఈద్గా మసీదు, రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాపై వివాదాలు ఉన్నాయి.

# అందుకే వైసీపీకి గుడ్ బై

**ఫ్యూచర్ ప్లాన్స్ చెప్పేసిన అవంతి, గ్రంథి..**




అమరావతి: ఏపీలో వైసీపీ అధికా రంలో ఉండగా మంత్రి పదవి అనుభవించిన భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, భీమవరం ఎమ్మెల్యే పదవి అనుభవించిన గ్రంథి శ్రీనివాస్ తాజాగా ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో పార్టీని వీడారు. ఇవాళ వీరిద్దరూ వరుసగా పార్టీకి తమ రాజీనామాలు సమర్పిం చారు. అనంతరం వీరిద్దరూ ప్రెస్ మీట్లు పెట్టి తాము వైసీపీని ఎం దుకు వీడాల్సి వచ్చిందో వివరిం చారు. అలాగే తమ భవిష్యత్ ప్రణా ళికల్ని కూడా వివరిం చారు. ఇవాళ ఉదయం వైసీపీ ప్రాధమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తూ వైఎస్ జగన్, విజయసాయిరెడ్డికి లేఖలు పంపిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ తన రాజీనామా వెనుక కారణం వెల్లడించారు. ప్రజలు ఐదేళ్ల పాటు పాలించాలని కూటమికి తీర్పు ఇచ్చారని, కానీ జగన్ దాన్ని గౌరవిం చకుండా ధర్నాలకు పిలుపునిస్తున్నారని, అందుకే వైసీపీని వీడుతున్నట్లు అవంతి పేర్కొన్నారు. వైసీపీలో కార్యకర్తలు ఐదేళ్లు నలిగిపోయారని, పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని సూక్తులు కూడా చెప్పారు. అదే సమయంలో కుటుంబం కోసం సమయం వెచ్చించేందుకు రాజకీయా లకు దూరంగా ఉండాలని నిర్ణ యిం చుకున్నట్లు అవంతి తెలి పారు. మరోవైపు అవంతి బాట లోనే వైసీపీ కి రాజీనామా చేసిన భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ కూడా ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతానని ప్రకటిం చారు. గత ఐదేళ్ల పాలనలో భీమవరంలో ఎన్నో ల్యాండ్ మార్కు పనులు, మంచి పనులు చేశానని, తనపై ఎన్నో కుట్రలు పన్నారని ఆరోపించారు. విలువలను పాటించ కుండా తప్పుడు ప్రచారాలు కూడా చేశారని అన్నారు.ఏ పార్టీలోకి వెళ్ళాలి అనే నా నిర్ణయం త్వరలోనే చెబుతానని, కుటుంబ సభ్యుల సూచనలు, నిర్ణయంతో ముందుకు సాగుతానని,ఎక్కడ గౌరవం ఉంటుందో అక్కడే ఉంటానని అన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## భూ పందేరం

అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు పెద్ద ఎత్తున భూ పందేరం చేయడానికి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమౌతోంది. తాజాగా విడుదల చేసిన టూరిజం పాలసీ ఇందుకొక నిదర్శనం. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ రాయితీలతో పాటు, భూములు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విధాన పత్రం పేర్కొంది. అంతేకాదు, ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూ బ్యాంకులను టూరిస్టు ప్రాజెక్టుల కోసం గుర్తించి, ప్రత్యేక కేటాయింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. 200 నుండి 500 కోట్ల రూపాయలు, అంతకుపైన పెట్టుబడులతో వచ్చే మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు 'టైలర్ మేడ్'గా ఈ రాయితీలు అందించనుంది. ఇక్కడ ముఖ్యమైన విషయమేమిటంటే, వివిధ రకాల పారిశ్రామిక అవసరాల పేరిట ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూమిని సేకరించి ఉన్నారు. సమైక్య రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏర్పడిన రెండు ప్రభుత్వాల్లోనూ ఈ సేకరణ ప్రక్రియ సాగింది. నయానో, భయానో ప్రజల నుంచి భూములను లాగేసుకుని పరిశ్రమల పేరుతో అస్మదీయ సంస్థలకు పందేరం చేశారు. ఇప్పటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలూ రాలేదు. ఆ భూముల్లో కొంత భాగం రియల్ ఎస్టేట్‌కు వాడుకున్నారు. ఇప్పుడు పర్యాటక రంగం కోసం కాబట్టి ఎంపిక చేసిన ప్రత్యేక ప్రదేశాల్లోనే భూ సేకరణ చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను నామమాత్రంగా కూడా ప్రకటించకపోవడం గమనార్హం.విభజన తరువాత రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో 2015 అక్టోబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7.82 లక్షల ఎకరాలను సేకరించింది. వీటిలో అప్పటికప్పుడు కేటాయించేందుకు వీలుగా 2.73 లక్షల ఎకరాలు ఉన్నాయని కూడా తెలిపింది. ఇలా తక్షణ కేటాయింపు కోసం కొన్ని చట్టాల్లో సవరణలు కూడా తీసుకొచ్చింది. ఇవిగాక, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) పార్కుల పేరిట ప్రతి నియోజకవర్గానికి కనీసం 7,500 ఎకరాలు సేకరించడాన్ని అప్పట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిని చాలా వరకు పూర్తి చేశారు కూడా! రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాగిన ఈ భూ లావాదేవీలు, కేటాయింపుల వ్యవహారంలో భారీ కుంభకోణం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి వివరాలను ఇవ్వాలని ఆదేశించిన జగన్మోహన్‌రెడ్డి ఆ తరువాత ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మరోవైపు వైసిపి ప్రభుత్వ హయాంలోనూ భూ దందా యథేచ్ఛగా కొనసాగింది. తాజా ఎన్నికల్లో గెలుపొందిన తరువాత ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు గనులు, అటవీశాఖపై విడుదల చేసిన శ్వేతపత్రంలో వైసిపి ప్రభుత్వంలో లక్షల ఎకరాల్లో భూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ భూములను వెనక్కి తీసుకుని పేదలకు పంచాలని, మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండ్‌ను మాత్రం ఆయన ఇప్పటివరకు పట్టించుకోలేదు.రెండు ప్రభుత్వాలు రకరకాల పేర్లతో లక్షల ఎకరాల భూములను రైతుల నుండి లాక్కొని కార్పొరేట్లకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు పందేరం చేస్తున్నాయి. అయితే ఎక్కడా 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం, రైతుల ఆమోదం తీసుకోవడం, న్యాయమైన పరిహారం ఇవ్వడం వంటివి జరిగిన దాఖలాలు లేవు. తాతలు, తండ్రుల కాలం నుండి సాగు చేస్తున్న ప్రభుత్వ, ఫారెస్టు, బంజరు భూములకు హక్కు పత్రాలు లేవనే సాకుతో పరిహారం నిరాకరిస్తున్నారు. పట్టా భూములకు నామమాత్రపు పరిహారం చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారు. గిరిజనుల భూములు సేకరిస్తే భూమికి భూమి ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని చట్టం ఉన్నా దానిని బేఖాతరు చేస్తున్నారు. అదే సమయంలో నివాస స్థలాల కోసం నిరుపేదలు ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా జానెడు స్థలం కూడా ఇవ్వడం లేదు. సామాన్యులను విస్మరించి, కార్పొరేట్ ప్రయోజనాలకే పట్టం కట్టే ఈ తరహా విధానాలను ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# వార్డులలో తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ కమీషనర్

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 12: పట్టణంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను కమీషనర్ జి రఘునాథరెడ్డి పరిశీలించారు. గురువారం పట్టణంలో పలువార్డులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సూర్యలంక రోడ్డులో ఉన్న సరస్వతి మెమోరియల్ దగ్గర డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. కాలవల్లో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగిల్లించాలని సిబ్బంది ని సూచించారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేస్తూ



ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు మొలిచి ఉండటంతో మున్సిపల్ సిబ్బందికి తక్షణమే వాటిని తొలగించాలని సూచనలు చేశారు. అనంతరం వివేకానంద కాలనీ లోని మునిసిపల్ పార్కును పరిశీలించి అభివృద్ధి పనులను గురించి సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ ను, కబేలాలను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు డి.శ్రీనివాసరావు , సి.హెచ్.కరుణతదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి అత్యధికంగా రెవెన్యూ సమస్యలు వెళ్లాయి: మేడా విజయ శేఖర్ రెడ్డి

రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట డిసెంబర్ 11: భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి మేడా విజయ శేఖర్ రెడ్డిగ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందిభూ హక్కు భూ రక్ష కార్యక్రమం పేరుతో గత ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయిపొలం ఉన్న ప్రతి రైతుకు రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగకరంఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి గారు పాల్గొన్నారు. రాచగుడిపల్లి గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు నాయకులు శాలువాతో సత్కరించి పూలమాలవేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు-భూరక్ష కార్యక్రమం పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయి అని. ఆ తప్పులను సరిచేసేందుకు రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమిప్రభుత్వం అధికారులను గ్రామాలకే పంపుతోంది అని. రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు పరిష్కరిస్తోంది. రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం అని.పిటిషనర్లు కుటుంబ ధృవీకరణ పత్రాలు, భూ స్వాధీన ధృవీకరణ పత్రాలు మరియు తమ వ్యవసాయ భూములకు సంబంధించి సరిహద్దు వివాదాల పరిష్కారాలను రెవెన్యూ సమావేశాల ద్వారా పొందవచ్చని.రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 6 నుంచి జనవరి 8వ తేదీలోపు సదస్సులు నిర్వహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.ఇది మంచి అవకాశం. రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలతో ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమం



లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పి గంగిరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కడప మౌలాలి, సుంకేసుల చౌడయ్య, మండల యువ నాయకులు డి రఘురాం రెడ్డి, ఎం మదన్ మోహన్ రెడ్డి, పి విజయరామయ్య ,బిజెపి మండల అధ్యక్షులు బి శివరాజు ,ఖాదర్ భాషా, రెహమతుల్లా ,నంద్యాల వెంకటేష్, మండెం నాగరాజు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# అన్నమయ్య సేవా పురస్కార్

## విభిన్న ప్రతిభావంతుల సంఘం -పోతుగుంట రమేష్ నాయుడు

రాయల్ జర్నలిజం రాజంపేట డిసెంబర్ 12: రాజంపేటలోని ఆంధ్ర కళ్యాణ మండపంలో విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు అయినవారు వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారందరినీ గుర్తించి వారికి అన్నమయ్య సేవ పురస్కారం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ వైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదు సమాజంలో ఇతరులకు ఏ విధంగా తీసుకొని విధంగా తమ వంతు బాధ్యతగా ఇతరులకు కూడా సేవ చేయడం నిజంగా వీరందరికీ రెండు చేతులెత్తి నమస్కరించాలి అన్నీ ఉన్నవారు సమాజంలో స్వార్థంతో ఉన్నవారు ఎక్కువమంది ఉన్నారు శరీరంలో ఏదో ఒక ఇబ్బందితో ఉన్న దివ్యాంగులు అయిన వీరందరూ ఆత్మవిశ్వాసంతో తమ కాళ్ళ మీద వారు నిలబడి సమాజ హితం కోసం సమాజంలో విభిన్న ప్రతిభావంతులు గా



ఉంటూ తమ వంతుగా సమాజ సేవ చేస్తున్న వారందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి వారందరినీ గుర్తించి సేవా పురస్కారం ఇవ్వడం చాలా గొప్ప విషయమని వారన్నారు ఈ కార్యక్రమం విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు సుబ్బ నర్సారెడ్డి అబ్దుల్ ఖాదర్ తమ భుజాల మీద వేసుకొని కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించినందుకు వారికి వారి కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు సమర్థి జగన్మోహన్ రాజు జనసేన నాయకులు అధికార కృష్ణ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని మీ సమస్యలన్నిటిని ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తమ వంతు సహకారం అందిస్తామని రాజంపేటలో విభిన్న ప్రతిభావంతులు కోసం బిల్డింగ్ ఏర్పాటు కృషి చేస్తామని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు సంఘ సభ్యులు రాష్ట్రంలో పది జిల్లాల నుంచి వచ్చిన అవార్డు గ్రహీతలు ఇతర నాయకులు అన్నమయ్య జిల్లా టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి రాజు వాణి ,సౌభాగ్య పాల్గొన్నారు

# గీతా జయంతి ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలు! -చిన్మయా సత్సంగం రాయచోటి శాఖ!

## భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం చేసిన గురువు నాగేశ్వరరావు భక్త బృందం

రాయల్ జర్నలిజం చిన్నమండెం డిసెంబర్ 12: చిన్నమండెం మండలంలోని కేశాపురము గ్రామానికి చెందిన మోరంవారి పల్లి,గుట్టమీద నూతన నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణ సుధామ మందిర ప్రాంగణంలో బుధవారం, గురువారం రెండు రోజులు గీతా పారాయణం ఘనంగా నిర్వహించామని భగవద్గీత గురువు నాగేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్మయ సత్సంగ సభ్యులు గీతాజయంతి సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మకు అభిషేకం,భగవద్గీత18 అధ్యాయాలు పారాయణం, కోలాట భజనలు , హిందూధర్మం సనాతన ధర్మం గురించి వివరించారు. మానవ జీవితం లక్ష్యం చేరుకొనే దిశలో భగవద్గీత మార్గదర్శకం తెలిపారు . ఈ కార్యక్రమంలో రాయచోటి ఓంకార సత్సంగం ప్రముఖులు వీరవసంత రాయులు, రిటైర్డ్ తెలుగుపండిట్ ఆధునిక కవి భాస్కరరెడ్డి , శ్రీ మహాలక్ష్మి కోలాటం భజన గ్రూపు శారదమ్మ ఆధ్వర్యంలో భజనలు ఘనంగా జరిగినాయి. భజన్మండలి వాయు ధ్వబృందం పాల్గొని కృష్ణభజనలు ఆలపించారు. గ్రామ ప్రజలు భక్తి పార వస్యంలో మునిగిపోయారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ సుధాకర్ రెడ్డి కి అభినం దనలు తెలిపారు. రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు శ్రీ గీతా సత్సంగం అధ్యక్షు లు శ్రీరామ్ కుమార్ చిన్మయ బాలవిహార్ నిర్వాహకురాలు సృజనమ్మ పట్టణంలోని బాల బాలికలకు భగవద్గీత 701 శ్లోకాలను సంపూ ర్ణంగా విద్యార్థులకు నేర్పించి గణపతి సచ్చిదా నంద స్వామి ఆశ్రమం నుండి 30 మంది విద్యార్థిని విద్యార్థులకు గోల్ మెడల్ సాధించడానికి విశేష కృషి చేసిన నాగజ్యోతి త్రిపుర జ్యోతి సరస్వతి శిక్షణ స్థలములలో శ్రీ కృష్ణ భగవాన్ కి త్రికరణ శుద్ధిగా పూజలు నిర్వహించినట్లు భగవద్గీత గురువు నాగేశ్వరరావు తెలిపారు






# రెవెన్యూ సదస్సుకు కేవలం మూడు అర్జీలు మాత్రమే




రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలపై పరిష్కార వేదికగా జరుపుతున్న కార్యక్రమంలో భాగంగా మండల రెవెన్యూ శాఖ అధికారులు అధ్యక్షతన జరుగు ఈ కార్యక్రమంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుకు కేవలం మూడు అర్జీలు మాత్రమే అందినట్లు తహసిల్దార్ బి వెంకటస్వామి తెలిపారు. రెండవ రోజున జరిగిన ఈ రెవెన్యూ సదస్సు మండల పరిధిలోని పాండ్రపాడు గ్రామంలో జరుగుగా మూడు అర్జీలు పలు రెవెన్యూ సంబంధిత అంశాలపై అందాయని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, దేవాదాయ శాఖ, సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి, మండల సర్వేయర్, మండల ప్రత్యేక అధికారి మోహనరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సాహితీ భారతి ఆధ్వర్యంలో ఆంధ్రభాషోద్ధారకులు సిపి బ్రౌన్ వర్ధంతి సభ



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 12: తొలి తెలుగు నిఘంటువును వ్యాకరణాన్ని ప్రచురించి తెలుగు భాషకు ఒక గుర్తింపు తెచ్చిన ఆంధ్ర భాషోద్ధారకులు సిపి బ్రౌన్ అని మర్రి మాల్యాద్రి రావు అన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన సిపి బ్రౌన్ 140వ వర్ధంతి సభకు సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు అధ్యక్షత వహించారు. మాల్యాద్రి రావు మాట్లాడుతూ సిపి బ్రౌన్ శిథిలావస్థలో ఉన్న తాళపత్ర గ్రంథాలను వెలికి తీసి వాటిని ప్రచురించి అతి విలువైన తెలుగు సాహిత్యానికి పునః ప్రాణ ప్రతిష్ట చేశారన్నారు. నలచరిత్ర, ఆంధ్ర మహాభారతము, శ్రీమద్ భాగవతము, వసు చరిత్ర ,మను చరిత్ర వంటి గ్రంథాలను సి పి బ్రౌన్ ప్రచురించారన్నారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ సి పి బ్రౌన్ తెలుగు-ఇంగ్లీష్ , ఇంగ్లీషు-తెలుగు నిఘంటువులను రచించి ఇతర భాషల వారికి తెలుగు నేర్చుకోవటం శులభతరం చేశారన్నారు. బ్రౌన్ ఒక్క తెలుగులోనే కాక గ్రీకు లాటిన్ ఫారసీ సంస్కృతం హిందీ భాషలలో కూడా మంచి ప్రావీణ్యాన్ని సంపాదించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ విస్మరింపబడిన ప్రజాకవి వేమన పద్యాలను వెలికి తీసి వాటిని ఇంగ్లీషులో కూడా అనువదించి తెలుగు సాహిత్య ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారన్నారు. ఈ సభలో ఎం.జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు సిపి బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసిన బాపట్ల జిల్లా పోలీసులు




రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 12: తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ కస్తూరి అప్పన్నను ఎట్టకేలకు బాపట్ల జిల్లా చీరాల వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. చీరాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మొహమ్మద్ మోయిన్ మాట్లాడుతూ...నిందుతుడి వద్దనుండి 7లక్షల 41 వేల రూపాయల విలువగల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. చీరాలలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో అప్పన్నను రైల్వే స్టేషన్ ఆవరణంలో అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందుతుడు అప్పన్నపై ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో 72 కుపైగా కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని తెలిపారు. నిందితుడి వద్ద నుండి సుమారు 11 సవర్ల బంగారు ఆభరణాలు మరియు 150 గ్రాముల వెండి నీ స్వాధీనం చేసుకొని నిందితుడిని కోర్టులో హాజరపరచనున్నట్లుగా తెలిపారు. ఈ కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శ్రీనివాసరావు ను, ఎస్ఐ కమలాకర్ ను, సిబ్బందిని, ఎస్పీ తుషార్ డూడి అభినందించారని తెలిపారు. సిబ్బందికి నగదు రివార్డులను డీఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద తలపెట్టిన రైతుల ధర్నా విజయవంతం చేయాలి: మేరుగ నాగార్జున పిలుపు



రాయల్ జర్నలిజం (చెరుకుపల్లి) డిసెంబర్ 12: రైతులు ప్రభుత్వం చేతిలో నలిగిపోతున్నారు.. ఎన్నికల ముందు రైతులను ఆదుకుంటామని.. వ్యవసాయం దండగ కాదు పండుగని నమ్మించి రాజకీయ పబ్బం గడుపుకున్నారని బాపట్ల జిల్లా వైసిపి అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున పేర్కొన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం కనగాల గ్రామంలోని బాధిత రైతులను పరామర్శించారు. వరి కోతలు కోసి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యము నాణ్యతను డాక్టర్ మేరుగ నాగార్జున, రేపల్లె నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్, వైసిపి నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మెరుగ నాగార్జున విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో పడిపోయిన పంటను రైతులను తెలుగుదేశం పాలకులు గాలికి వదిలేసారని ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పడిపోయిన వరి పొలాల రైతులకు ఈక్రాప్ చేయకపోయినా పరిహారం అందించిన ఘనత దక్కిందన్నారు. వైసిపి ప్రభుత్వం రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సరైన సలహాలు సూచనలతో పంట దిగుబడి 45 నుండి 50 బస్తాలు ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్ సీజన్లో కేవలం 25 నుండి 30 బస్తాలు దిగుబడికి తగ్గిందన్నారు. వరి ధాన్యం కొనే నాధుడే లేడని విమర్శించారు. మెసేజ్ పెడితే వస్తామని చెప్పి రైతులను తెలుగుదేశం ప్రభుత్వం మభ్యపెడుతుందన్నారు. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని, ప్రభుత్వం ధాన్యంకు గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ హయాంలో బస్తా ధాన్యం 2000 రూపాయలు ధర ఉంటే ప్రస్తుతం బస్తా ధాన్యం ధర 1400 రూపాయలకు మించి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ముందస్తుగా వ్యవసాయ పనులు ప్రారంభించుకునేందుకు 13,500 రూపాయిలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని చెప్పారు. ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో 20 వేల రూపాయలు జమ చేస్తామని సుస్క వాగ్దానాలు చేశారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవటానికి అన్ని విధాలుగా చర్యలు చేపట్టామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పాలనకు పొంతన లేదన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు తోడుగా.. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న నిరసిస్తూశుక్రవారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైసిపి అభిమానులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్,నడింపల్లి సర్పంచ్ సుబ్బారావు, వైసీపీ నాయకులు గ యార్లగడ్డ మధురమోహన్, గురు శ్రీనివాసరావు, చెరుకుపల్లి వైసీపీ మండల కన్వీనర్ దుండి వెంకటరామిరెడ్డి, గాలి పోతి రాజశేఖర్, తదితరవైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## తాసిల్దార్ సిహెచ్ పద్మావతి



రాయల్ జర్నలిజం (చెరుకుపల్లి) డిసెంబర్ 12: రైతులు సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నారని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని ఆమె మాట్లాడుతూ ఏ రైతు తమ భూమిని కోల్పోవడం ఒప్పుకోదని ప్రతి రైతుకు భూమి అండగా ఉండి ఎవరి భూమి వారికి ఉండే విధంగా శాశ్వత భూ హక్కును కల్పిస్తామని హామీ ఇచ్చారు. 33 రోజులపాటు జరిగే ఈ రెవెన్యూ సదస్సును ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వో లు, సచివాలయం సిబ్బంది, సర్పంచ్ దేవరకొండ వాణి ,టిడిపి నాయకు లు, దివి రాంబాబు, విస్సంశెట్టి శ్రీను,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయి...




రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 12: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని నల్లూరు సౌత్ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని కొనియాడారు. ప్రతి రైతు తన భూమిని సొంత కొడుకుతో సమానముగా చూసుకుంటారనే ఉద్దేశ్యముతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాలు పరిష్కరించడమ ఆశయంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయటం అభినందనీయమన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచనలు సలహాల మేరకు పంచాయతీకి సంబంధించిన భూ సమస్యలను సత్వరం పరిష్కరించి, ప్రజలకు అండగా నిలబడతామని వాగ్దానం చేశారు. కార్యక్రమ లో ప్రత్యేక అధికారి రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

# గ్రామాల సుస్థిరాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు భాగస్వాములు కావాలి




రాయల్ జర్నలిజం (పర్చూరు) డిసెంబర్ 12: గ్రామపంచాయతీల సుస్థిత్రాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు భాగస్వాములు కావాలని ఏపీ ఎస్ ఐ ఆర్ డి జెడి కేశవరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల సుస్థిరాభివృద్ధిపై రెండు రోజుల శిక్షణలో భాగంగా గురువారం స్థానిక ఎం ఆర్ సి సమావేశం హాలులో సర్పంచులకు, కార్యదర్శిలకు, సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఐక్య రాజ్యసమితి 9 లక్ష్యాలను నిర్దేశించింది అని తెలిపారు. లక్ష్యాలు అమలు చేయడానికి లక్ష్యసాధనకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని ఇందులో భాగంగా వీరికి శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. తొమ్మిది రకాల లక్ష్యాలపై శిక్షణ ఇస్తున్నామని. ఏదో ఒక లక్ష్యం సంపూర్ణంగా ఏదైనా గ్రామపంచాయతీ సాధించినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పంచాయతీగా అవార్డు ప్రకటించడంతోపాటు ఆ పంచాయతీకి రూ ఒక కోటి నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. తద్వారా ఇంకా గ్రామాభివృద్ధి చేయొచ్చు అని చెప్పారు. గతంలో ఉన్న పథకాలను ప్రస్తుతం వీటిని అన్ని శాఖల సమన్వయం పరుస్తున్నట్లు చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలుపరిచి ఆయా గ్రామ పంచాయతీలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రద్యుత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములు కావాలని ఆయా గ్రామ పంచాయతీలకు కేంద్ర ఇచ్చే ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఒకవేళ ఆర్థిక సంఘం నిధులు రాకపోతే ఆయా అధికారులు బాధ్యతలు వహించాల్సి ఉంటుందని చెప్పారు .ఈ ఓ ఆర్ డి సత్యనారాయణ నిర్దేశించిన తొమ్మిది లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు, కార్యదర్శులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం



రాయల్ జర్నలిజం,ఏలూరు, డిసెంబర్ 12: జిల్లాలో ఈనెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణకు మరియు డిజిటల్ సౌలభ్యం" అంశంపై వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీలు నిర్వహిస్తు న్నామ ని, వాటితోపాటుగా అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యాసర చన, వ్యక్తృత్వ పోటీలలో పాఠశాల వినియోగదారుల క్లబ్ లు, కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ పోటీలు ఇంగ్లీషు మరియు తెలుగులో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 3 వేలు, ద్వితీయ బహుమతి రూ. 2 వేలు, తృతీయ బహుమతి రూ. 15 వందలు రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు.కావున వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీలకు తమ తమ పాఠశాల, కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యులుచర్యలు తీసుకోవాలని జేసీ ధాత్రిరెడ్డి సూచించారు.

# మధురపూడి నుండి ఢిల్లీకి విమాన సర్వీస్ ప్రారంభం

రాయల్ జర్నలిజంసీతానగరం: మధురపూ డి విమానాశ్రయం నుంచి మొదటి సారిగా దేశ రాజధాని ఢిల్లీకి ఎయిర్ బస్ సేవలు గురువారం నుంచి ప్రాంభమయ్యాయి.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజా రపు రామ్మోహన్ నాయుడు , రాజానగరం నియోజ కవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి , కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , జగ్గంపేట నియోజకవర్గం శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ , రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి , బిజెపి పార్టీ రాజానగరం నియోజవర్గం కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ,జవనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్,టిడిపి యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ,తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పలు వురు నాయకులు పాల్గొన్నారు.ఈ సర్వీస్ ఉదయం 6:30 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి ఉదయం 8:45 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుం టుందని విమానాశ్రయం డైరెక్టర్ ఎస్.జ్ఞా నేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

## రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**అమరావతి** శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు డిశెంబర్ 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండవ రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హెూటల్ వివంతలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను కూలంకషంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించినందుకుముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. తమ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే కాన్ క్లేవ్ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. కాన్ క్లేవ్ కు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ (పీ4 విధానం) తదితర అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్, సమగ్ర నివేదిక తయారు చేసుకొని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ట్రిపుల్ ఐటి విద్యార్థి మృతి నివేదిక కోరిన ఎస్టీ కమీషన్ చైర్మన్




**శ్రీకాకుళం:** శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటి విద్యార్థి ప్రవీణ్ నాయక్ మృతి పట్లరాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు విచారం వ్యక్తం చేసారు. విద్యార్థి మృతిపై కళాశాల యాజమాన్యం, జిల్లా యంత్రాంగం తో గురువారం ఆయన మాట్లాడారు. విద్యార్థి మృతికి గల కారణాలపై సమగ్ర నివేదిక అందజేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా కోరారు. ప్రవీణ్ నాయక్ కుటుంబానికి కమీషన్ చైర్మన్ డివిజి శంకరరావు సంతాపం తెలిపారు.

# రేషన్ పంపిణీలో జాప్యం వద్దు: జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**శ్రీకాకుళం** ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీని వేగవంతం చేసి అర్హులైన తెల్ల రేషన్ కార్డు దారులకు సకాలంలో వారి ఇంటి ముంగిటికే సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం రేషన్ డీలర్లు, ఎండిఓ ఆపరేటర్లు, వేర్ హౌసింగ్ గొడౌన్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బియ్యం పంపిణీ లో ఎటువంటి సాంకేతిక పరమైన సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించి బియ్యం పంపిణీకి ఇబ్బంది లేకుండా చూడాలని, కార్డు దారుల ఇళ్ల వద్దకు బియ్యం సరఫరా చేయాలనన్నారు. జిల్లాలో రేషన్ సరకుల పంపిణీ సక్రమంగా జరగడం లేదన్న ఫిర్యాదు ఒక్కటి కూడా లేకుండా పనిచేయాలన్నారు. గిరిజన ప్రాంతాలకు సైతం రేషన్ సకాలంలో అందాలని సూచించారు. సమావేశంలో పలువురు సిఎస్డిటీలు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ టీ. వేణుగోపాల్, జిల్లా సరఫరాల అధికారి జి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు కురుపాంలో మినీ జాబ్ మేళా

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం,**ాకురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9.00 గంటల నుంచి మినీ జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు జిల్లా కలక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఉపాధి కల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా ( మెకానికల్, ఈసీఈ, ఈఈఈ ), ఏదైనా డిగ్రీ చదువుకొని 18 నుంచి 28 ఏళ్ల వయస్సులోపు గల నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. జాబ్ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీల్లోకి ఎంపిక చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు (ఒరిజినల్ మరియు జెరాక్స్ ), ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో డిసెంబర్ 13 ఉదయం 9.00 గంటలకు జాబ్ మేళా జరిగే ప్రదేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఇతర వివరాల కొరకు 63034 93720 మొబైల్ నెంబరును సంప్రదించాలని కలెక్టర్ వివరించారు.

# ఈనెల 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం

## ఈనెల 18 నుండి 24 వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవాల నిర్వహణ: జిల్లా జాయింట్ కలెక్టర్ పి.. ధాత్రీ రెడ్డి

**ఏలూరు,**జిల్లాలో ఈనెల 24న జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18 నుండి 24 వరకు జిల్లాలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు “వినియోగదారు న్యాయ పాలనకు వర్చువల్ విచారణకు మరియు డిజిటల్ సౌలభ్యం” అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని, వాటితో పాటుగా అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యాసరచన, వక్తృత్వ



పోటీలలో పాఠశాల వినియోగదారుల క్లబ్ లు, కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన వచ్చని తెలిపారు. ఈ పోటీలు ఇంగ్లీష మరియు తెలుగులో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతి రూ. 3 వేలు, ద్వితీయ బహుమతి రూ. 2 వేలు, తృతీయ బహుమతి రూ. 15 వందలు రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేస్తారని తెలిపారు. కావున వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు తమ తమ పాఠశాల, కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జేసీ ధాత్రి రెడ్డి సూచించారు.

### పిల్లల ఆరోగ్యంపై..

# తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత

**విజయనగరం, :** జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాల విద్యార్థులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పాఠశాల ప్రాంగణంలో డిసెంబరు 12న వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ (పరిపాలన) పి.సౌమ్యలత ముఖ్య అతిథిగా హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (పరిపాలన) పి.సౌమ్యలత మాట్లాడు తూ, విద్యార్థుల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. విద్యార్థుల దంత, కంటి మరియు ఇతర వైద్య సమస్యలను నివారించుటకు విద్యార్థులకు ఆయా విభాగాల వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించా రన్నారు. ఈ వైద్య పరీక్షల్లో కంటి, దంత మరియు ఇతర వైద్య సమస్యలను గుర్తించి, విద్యార్థులకు మందులను అందజేసామన్నారు. విద్యార్థుల్లో గుర్తిం చిన ఆరోగ్య సమస్యలను వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని వెళ్ళి, పౌష్టికాహారం, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను వివరిస్తామని, కలర్ బ్లైండ్నెస్, కంట, దంత మరియు ఇతర వైద్య సమస్యలకు అవసరమైన వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తామని అదనపు ఎస్పీ పి.సౌమ్యలత అన్నారు.రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో స్వామి కంటి ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు కంటికి సంబంధించి వైద్య పరీక్షలను, ఇండియన్ దంత వైద్యశాల వైద్యులు డా. బాలాజీ మురపాల దంత పరీక్షలు, వెంకటపద్మ ఆసుపత్రి వైద్యులు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించారు.




పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలకు చెందిన 450 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రత్యేకంగా రిపోర్టులను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేయ నున్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, రోటరీ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, సెక్రటరీ బి. నాగప్రసాద్, సభ్యులు జి.వీరభద్రరావు, జి.బి.వి.రాజు, డి.శ్రీరామమూర్తి, వై.మస్తానరావు, జగదీష్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, శ్రీనివాసరావు, ఆర్.రమేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ వర ప్రసాద్, హెచ్.ఎం. సంధ్య మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కోసం..

## జిల్లా నుంచి తరలివెళ్లిన ప్రతినిధులు






**విజయనగరం,**రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునా యుడు శుక్రవారం విజయ వాడలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047ను విడుదల చేయను న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి వివిధ రంగా లకు చెందిన ప్రతినిధులు, ప్రముఖులు తరలివెళ్లారు. వీరు బయలుదేరిన వాహనాలను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ గురువారం కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి తలపెట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జిల్లా నుంచి ఐదు బస్సుల్లో వివిధ రంగాలకు చెందిన సుమారు 250 మంది ప్రతినిధులను పంపిస్తున్నామని చెప్పారు. వీరే కాకుండా మరో 60 మంది అత్యంత ప్రముఖులను కూడా ఇతర వాహనాల్లో రాజధానికి పంపిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, ఎస్డిసిలు మురళీకృష్ణ, సుధారాణి, ముఖ్య ప్రణాళికా శాఖ ఎడి రామలక్ష్మి, డిపిఆర్ఓ డి.రమేష్, ఏఓ దేవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు.. ఈ రూట్‌లోనే, ఆగే స్టేషన్లు ఇవే



అమరావతి: తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఈ రద్దీని గమనించిన రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.. ఏపీ నుంచి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపారు. డిసెంబర్‌తో పాటుగా జనవరి నెలలో కూడా ప్రత్యేక రైళ్లు పట్టాలెక్కబోతున్నాయి. ఏపీలోని కాకినాడ, విజయవాడ, గుంటూరు నుంచి ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు అధికారులు. శబరిమలకు వెళ్లే భక్తుల కోసం నడుపుతున్న ప్రత్యేక రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ నుంచి శబరిమలకు సంక్రాంతి పండగ సమయంలో వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ఈ రైళ్లు గుంటూరు - కొల్లం, కొల్లం - గుంటూరు మధ్య ప్రయాణిస్తాయి.. గుంటూరులో రైలు (07181) జనవరి 6న రాత్రి 11.45 గంటలకు బయలుదేరి నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం రోడ్, నంద్యాల, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, కదిరి, మదనపల్లి మీదుగా ప్రయాణించి కొల్లంకు మూడో రోజు ఉదయం 6.20 గంటలకు చేరుకోనుంది. ఈ రైలు (07180) తిరుగు ప్రయాణంలో కొల్లంలో జనవరి 3, 10వ తేదీల్లో ఉదయం 8.40 గంటలకు బయలుదేరి ఇదే మార్గంలో ప్రయాణించి గుంటూరుకు మరుసటి రోజు ఉదయం 11.30 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు పీలేరు, పాకాల, చిత్తూరు, కాట్పాడి మీదుగా వెళ్తాయని అధికారులు తెలిపారు.మరోవైపు శబరిమలకు వెళ్లే భక్తుల కోసం అదనంగా మరికొన్ని రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 11, 18, 25 తేదీల్లో కాకినాడ పోర్టు-కొల్లం (07173) బుధవారం రాత్రి 11.50 గంటలకు కాకినాడ పోర్టులో బయలుదేరుతుంది. ఈ రైలు (07174) తిరుగు ప్రయాణంలో ఈనెల 13, 20, 27 తేదీల్లో శుక్రవారం ఉదయం 8.40 గంటలకు కొల్లంలో బయలుదేరుతుంది. అలాగే ఈనెల 19, 26 తేదీల్లో సికింద్రాబాద్%-%కొల్లం (07175) గురువారం రాత్రి 8 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది. ఈనెల 21, 28 తేదీల్లో ఈ రైలు (07176) తిరుగు ప్రయాణంలో శనివారం ఉదయం 5 గంటలకు కొల్లంలో బయలుదేరుతుంది.అలాగే శబరిమలకు అదనంగా 26 ప్రత్యేక రైళ్లను నడుపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. వచ్చే నెల 2,9,16 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి కొల్లం(07175), 4,11,18తేదీల్లో కొల్లం-సికింద్రాబాద్ (07176) ప్రాంతాల్లో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. వీటితోపాటు కాకినాడ, విజయవాడ నుంచి కూడా పలు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తెలిపారు. అయ్యప్ప భక్తులు ఈ విషయాన్ని గమనించి ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

# శరణార్థులంతా తిరిగొచ్చేయండి.. మానవ హక్కులను పరిరక్షిస్తాం: సిరియా నూతన ప్రధాని

అమరావతి : అసద్ దేశం విడిచి పారిపోయేలా చేసి సిరియా అధికార పీఠాన్ని చేజిక్కించుకున్న మహమ్మద్ అల్ బషీర్ జోలాని నూతన ప్రధానిగా అధికారం చేపట్టారు. ఈ క్రమంలోనే దేశంలో హింస కారణంగా వేరే దేశాలకు శరణార్థులుగా వెళ్లిన సిరియా ప్రజలు.. తిరిగి దేశానికి రావాలని కోరారు. అలాగే మానవ హక్కులను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇక నుంచి దేశం శాంతియుతంగా ఉండబోతుందంటూ చెప్పుకొచ్చారు. త్వరలోనే డమాస్కన్ ప్రధాన విమానాశ్రయాన్ని తెరవబోతున్నట్లు కూడా ప్రకటించారు..సిరియా దేశాధ్యక్షుడిపై తిరుగుబాటు చేసి.. బషర్ అల్ అస్సాద్ దేశం విడిచి పారిపోయేలా చేసిన మహమ్మద్ అల్ బషీర్ జోలానీ.. ఆ దేశ ప్రధానిగా అధికారం చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత తొలిసారి మీడియాతో మాట్లాడుతూ.. సిరియా ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. సిరియా నూతన ప్రధానిగా అధికారంలోకి వచ్చిన మహమ్మద్ అల్ బషీర్ జోలానీ.. మైనార్టీ హక్కులను పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. అలాగే దేశం నుంచి శరణార్థులుగా వెళ్లిన వారంతా తిరిగి దేశానికి వచ్చేయాలని సూచించారు.మైనార్టీ వర్గానికి చెందిన దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు తోడుగా ఉంటానని సిరియా నూతన ప్రధాని చెప్పుకొచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తాను ఏమైనా చేస్తానని తెలిపారు. సిరియా అంతర్యుద్ధంలో భాగంగా.. దేశంలోని సగం మంది నిరాశ్రయులు అయ్యారని వివరించారు. అలాగే 6 మిలియన్ల మంది విదేశాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సిరియా స్వేచ్ఛ, గౌరవాలతో వర్ధిల్లుతుందని.. విదేశాలకు శరణార్థులుగా వెళ్లిన వారంతా తిరిగి రావాలని అల్ జోలానీ కోరారు. అలాగే డమాస్కన్ ప్రధాన విమానాశ్రయాన్ని త్వరలోనే తిరిగి తెరవబోతున్నట్లు ప్రకటించారు.అసద్ పాలనలో పడ్డ ఇబ్బందులు, సమస్యలు ఇక ముందు ఉండబోవని అల్ జోలానీ వ్యాఖ్యానించారు. అలాగే గత ప్రభుత్వం వల్ల బాధించబడ్డ వారందరికీ అండగా ఉండడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. అంతేకాకుండా దేశం నుంచి పారిపోయిన అధికారులను తిరిగి తమకు అప్పగించాలని.. సిరియా నూతన ప్రధాని అన్ని దేశాలను కోరారు. ఇదంతా ఇలా ఉండగా.. సిరియాలో అంతర్యుద్ధం ప్రారంభైమన మూడో రోజునే దేశ రాజధాని అయిన డమాస్కన్‌ను చేజిక్కుంచుకున్న %ఱూ% 50 ఏళ్ల అసద్ కుటుంబ పాలనకు అంతం పలికింది.అసద్ దేశం విడిచి పారిపోయిన విషయం తెలియగానే.. దేశ ప్రజలంత పండుగలు చేసుకున్నారు. అందరూ వీధుల్లోకి చేరి అస్సాద్ ఈజ్ గాన్, లాంగ్ లివ్ సిరియా అంటూ కేరింతలు కొట్టారు. అసద్‌కు వ్యతిరేక నినాదాలు చేస్తూ.. ఆయన అధికార గృహాన్ని ముట్టడించారు. అక్కడి చాలా వస్తువులను ధ్వంసం చేశారు. అలాగే చాలా మంది తమకు నచ్చిన వస్తువులను అక్కడి నుంచి తమ ఇళ్లకు తీసుకు వెళ్లారు. అసద్ తండ్రి సమాధాని కూడా తగులబెట్టారు. ఇదే అదునుగా చేసుకున్న ఇజ్రాయెల్ సిరియాపై యుద్ధం చేస్తోంది. అనేక దాడులు చేస్తూ.. రెచ్చిపోతుంది. మరి వీటన్నిటినీ నూతన ప్రధాని ఎలా తిప్పికొడతారో చూడాలి.

# లండన్‌లో ఆంధ్రప్రదేశ్ టెకీ మృతి.. తీవ్ర విషాదం, మంత్రి లోకేష్‌కు తల్లిదండ్రుల రిక్వెస్ట్



అమరావతి : లండన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాశం జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రాణాలు కోల్పోయారు. చీమకుర్తి మండలం బూదవాడకు చెందిన పి.చిరంజీవి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. స్నేహితులతో కలిసి కారులో వెళుతుండగా అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బోల్తా పడటంతో చిరం జీవి అక్కడికక్కడే చనిపోయారు. ఈ ప్రమాదంలో మరో నలుగు రికి గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలించారు.ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లిన తెలుగు యువకుడిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడింది. స్నేహితులతో కలిసి వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోయాయి. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బూదవాడకు చెందిన పంగులూరి చిరంజీవి ఎమ్మెస్ చేసేందుకు లండన్ వెళ్లారు.. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అక్కడే చేస్తున్నారు. అయితే చిరంజీవి మంగళవారం నలుగురు మిత్రులతో కలిసి కారులో వెళుతుండగా లీసెస్టర్ సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిరంజీవి ఘటనా స్థలం లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న మిగతా నలుగురు స్నేహితులు గాయాలతో బయటపడ్డారు.. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత లండన్ నుంచి చిరంజీవి కుటుంబానికి సమాచారం అందించారు. కుమారుడి మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్నారు. చేతికి అందొచ్చిన చిరంజీవి మరణంతో కన్నీటిపర్యంతం అయ్యారు. అయితే చిరంజీవి మృతదేహాన్ని వీలైనంత త్వరగా రప్పించాలని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ద్వారా మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రకాశం జిల్లా ముండ్లమూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దొడ్డాల బుచ్చిబాబు ప్రాణాలు కోల్పోయారు. ఆగస్టులో ప్రమాదవశాత్తూ సముద్రంలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ముండ్లమూరుకు చెందిన దొడ్డాల కోటేుశ్వురరావు, కోటేశ్వరమ్మలకు కుమారుడు బుచ్చిుబాుబు ఎనిమిదేళ్లు హైదరాుబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. అనంతరం కంపెనీ ఆదేశాలతో భార్య కిరణ్మయితో కలిసి కాలిఫోర్నియా వెళ్లి అక్కడే నివాసం ఉంటూ ఉద్యోగం చేస్తున్నారు. ఆయన వీకెండ్ కావడంతో కుటుంబ సభ్యులతో సరదాగా సముద్ర స్నానానికి వెళ్లారు. అక్కడ ఈత కొడుతుండగా ప్రమాుదవశాత్తు కొట్టుకుపో వడంతో ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఇటీవల కాలంలో ఉన్నత చదవుల కోసం విదేశాలకు వెళ్లిన విద్యార్థులు, ఉద్యోగాల కోస వెళ్లిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం కలవరపెడుతోంది. రోడ్డు ప్రమాదాలతో పాటుగా జలపాతాలు, సముద్రాల దగ్గర ఈ విషాద ఘటనలు జరుగుతున్నాయి.

# ఏపీలో మహిళలకు రూ.లక్ష నుంచి రూ.3లక్షలు.. వారందరికీ మంచి ఛాన్స్, అర్హతలివే



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్‌హెచ్‌జీ సంఘాల్లోని ఎస్సీ మహిళలతో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తోంది. డీఆర్‌డీఏ-వెలుగు, ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా ఉన్నతి పథకంలో ఎస్సీ మహిళలకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని ఎస్సీ మహిళలకు తీపికబురు చెప్పింది. మహిళల స్వయం ఉపాధి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయించి రుణాలు మంజూరు చేస్తోంది. ఉన్నతి పథకం కింద డీఆర్డీఏ, వెలుగు, ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తంగా ఎస్సీ మహిళలకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నారు. దీనికి తోడు కేంద్రం అమలు చేస్తున్న పీఎం అజయ్ పథకాన్ని అనుసంధానం చేసి 40 శాతం రాయితీ కూడా ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మహిళలో కోసం దరఖాస్తులు స్వీకరించి రుణాలు మంజూరు చేస్తున్నారు.ఆయా జిల్లాలను బట్టి మహిళలు వారి స్వయం ఉపాధి కింద చిన్న, చిన్న వ్యాపారలు చేసుకోవచ్చు. పుట్టగొడుగుల పెంపకం, కూరగాయల సాగు, నర్సరీ మొక్కలు, వానపాముల తయారీ, మినీ పౌల్ట్రీల ఏర్పాటు చేసుకుంటున్నారు. కిరాణా షాపులు, చెప్పుల దుకాణం, ఫ్యాన్సీ స్టోర్, ఐస్‌క్రీమ్ పార్లర్లు, జ్యూస్ సెంటర్లు, కూల్ డ్రింగ్స్, చీరలు గాజులు అమ్మకాలు, టిఫిన్ సెంటర్లు, పూల వ్యాపారం, చెరకు రసం, మొబైల్ యాక్సెసరీస్, బిపప్పు దినుసులు, సోడా సెంటర్లు ఇలా వారికి తగిన విధంగా ఈ రుణాలతో ఉపాధి పొందొచ్చు. పేపరు ప్లేట్లు, కొబ్బరి పీచు ఉత్పత్తులు, వాటర్ ప్లాంట్లు, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, కారం-పిండి మరలు, పచ్చళ్లు అప్పడాలు, దుస్తులు, బిస్కెట్లు, లెదర్ మ్యానుఫ్యాక్చరింగ్, చిక్కీలు, కార్పెంటర్, గార్మెంట్స్ ఇలాంటివి కూడా ఉన్నాయి. అంతేకాదు పలువురు మహిళలు ఆటోలు కొనుగోలు చేసుకుని ఉపాధి పొందుతున్నారు. ఈ పథకంలో ఆటో ఏర్పాటు చేసుకునే మహిళలకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు.ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే.. ఎస్సీ కుటుంబానికి చెంది 60 ఏళ్లలోపు వయసు ఉండాలి. అలాగే కచ్చితంగా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉండి రుణం ఇచ్చేందుకు గ్రూపు సభ్యులు తీర్మానం చేయాల్సి ఉంటుంది. అంతేకాదు ఉన్నతి, స్త్రీనిధి రుణాల బకాయిలు ఉండకూడదు.. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాయితీ పొందిన వారికి ఈ పథకం వర్తించదు. ముఖ్యంగా ఒంటరి మహిళలు, దివ్యాంగులు, యాసిడ్ దాడికి గురైన వారు, నిరుపేదలకు ఈ పథకంలో ప్రాధాన్యం ఉంటుంది. ఈ పథకం కోసం ఆసక్తి ఉన్న వారు మండల సమాఖ్య కార్యాలయాల్లో ఏపీఎంలను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కింద రుణం మంజూరు చేసి యూనిట్ ఏర్పాటు చేసిన తర్వాత నెల వారీ కిస్తీల విధానంలో చెల్లించాల్సి ఉంటుంది. రూ.లక్షకు 24 నెలల్లో.. అదే రూ.2 లక్షలు అయితే 36 నెలలు.. రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు 48 నెలల్లో చెల్లించాలి.

# తెలంగాణ పోలీసులంటే ఉన్న భయం ఏపీలో ఏది?.. హైకోర్టు సీరియస్ కామెంట్స్



అమరావతి : ఏపీలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. చలానాలు కట్టనివారి ఇళ్లకు విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. మోటారు వాహన చట్ట నిబంధనలను అమలు చేయకపోవడ ంతో ప్రమాదాలు జరిగి, భారీ సంఖ్యలో మరణాలు సంభవిస్తు న్నాయంటూ లాయర్ దాఖలు చేసిన పిటిషన్‌పై కీలక వ్యాఖ్యలు చేసింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రశ్నించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హెల్మెట్‌ల అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో కేంద్ర మోటార్ వాహన సవరణ చట్టం నిబంధనలు అమలు చేయకపోవడంతో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. నిబంధనలు ఉల్లంఘించినవారికి జరిమానా విధించడం లేదని లాయర్ తాండవ యోగేష్ పిల్ దాఖలు చేయగా.. విచారణ జరిగింది. మూడు నెలల్లో హెల్మెట్ ధరించకపోవడంతో 667మంది చనిపోవడంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. నిబంధనలను సక్రమంగా అమలు చేస్తే ఈ పరిస్థితులు రావనే అభిప్రాయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం వ్యక్తం చేసింది.రోడ్డు ప్రమాదాల్లో 667 మంది చనిపోవడమంటే చిన్న విషయం కాదని.. ఈ మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. భవిష్యత్‌లో ఎక్కువమంది చనిపోకుండా చూస్తామని వ్యాఖ్యానించింది. చట్ట నిబంధనలపై అవగాహనతో పాటుగా.. నిబంధనల్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవనే భయాన్ని ప్రజల్లో కల్పించాలని సూచించింది. పోలీసులు చలానాలు వేసి చేతులు దులుపుకొంటే సరిపోదని.. కట్టని వారికి విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసే విషయాన్ని పరిశీలించాలని హైకోర్టు సూచించడం విశేషం. పోలీసులు అధిక మొత్తంలో జరిమానాలు విధించడం సమస్యకు పరిష్కారం కాదని వ్యాఖ్యానించింది. బైక్‌లు నడిపేవారు సామాన్యులని.. వారు రూ.వెయ్యి జరిమానాలు చెల్లించలేరంది హైకోర్టు. రాష్ట్రంలో 8,770 మంది ట్రాఫిక్ పోలీసులకు గాను 1,994 మంది మాత్రమే ఉన్నారని, ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.ఈ ఏడాది జూన్ 26 నుంచి సెప్టెంబర్ 4 వరకు హెల్మెట్ ధరించకపోవడంతో రాష్ట్రంలో 667 మంది ద్విచక్రవాహనదారులు చనిపోయారని ప్రభుత్వం తరఫున0 ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా 5.62 లక్షల చలానాలు విధించామని.. కృష్ణా జిల్లాలో 20,824 చలానాలు విధించి.. రూ.4.63 లక్షల జరిమానా వసూలు చేసినట్లు కోర్టుకు తెలిపారు. హెల్మెట్‌ల అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని.. మొత్తం బాధ్యత పోలీసులదే అనడం సరికాదని వాదనలు వినిపించారు. రాష్ట్రంలో ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలనగా.. ప్రజలకు అవగాహన కల్పించాల్సింది పోలీసులేనని హైకోర్టు వ్యాఖ్యానించింది.బైక్‌లు నడిపేవారికి హెల్మెట్ తప్పనిసరి చేయాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని పిల్ దాఖలు చేసిన లాయర్ తాండవ యోగేష్ వాదనలు వినిపించారు. మోటార్ వెహికల్ చట్టనిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ తరఫు లాయర్ స్పందించారు. ఇతర రాష్ట్రాల్లో హెల్మెట్ ధరిస్తేనే వాహనాల్లో పెట్రోల్ పోస్తున్నారని లాయర్ యోగేష్ అన్నారు. హెల్మెట్ లేకుంటే బైక్‌లు నడిపేవారికి ప్రభుత్వ కార్యాలయాల్లోకి, కాలేజీల్లోకి అనుమతించడం లేదన్నారు. తాను ఆ వివరాలను తదుపరి విచారణలో కోర్టు ముందు ఉంచుతామని చెప్పారు. విజయవాడలో హెల్మెట్ ధరించి వాహనా లు నడిపేవారు తక్కువగా కనిపిస్తున్నారని.. వారికి పోలీసులు చలానాలు విధిస్తున్న ఘటనలు తమకు ఒక్కటి కూడా కనిపించలేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇటు కార్లు నడిపేవారు ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ వెళ్లేటప్పుడు.. తెలంగాణ సరిహద్దు రాగానే సీటు బెల్ట్ పెట్టుకుంటున్నారని కూడా తెలిపింది. బోర్డర్‌లో తెలంగాణ పోలీసులంటే భయం ఉంటేనే ఇలా చస్తున్నారని.. ఏపీ పోలీసులు విషయంలో ఆ భయం లేదని కోర్టు ఘాటుగానే స్పందించింది. రాష్ట్రంలో కార్ల అద్దాల కు నల్లరంగు ఫిల్మ్ వేసినవే ఎక్కువ కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించింది. ఈ పిల్‌లో రవాణాశాఖ కమిషనర్‌ను వ్యాజ్యంలో ప్రతివాదిగా చేర్చి..విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వచ్చే విచారణ రోజు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని హైకోర్టు సూచించింది. హెల్మెట్ ధరించని వారికి చలానాలు, చలానా కట్టకపోతే ఏం చేస్తున్నారు, అవగాహన సదస్సులు ఎన్ని నిర్వహించారు వంటి వివరాలు కోర్టుకు అందించాలని ఆదేశించింది.

# Rebel forces oust Assad as Damascus falls


The fall of Assad's regime signals a new chapter in Syria's tumultuous history, raising critical questions about the country's path to stabilitySyrian President Bashar al-Assad's government has been fighting rebel groups with the support of Russia, Iran, Lebanese and Hezbollah right from 2011. Within ten days of rebels getting control over northwestern city of Aleppo and further capturing Hama and Homs, the capital Damascus also fell under their control on December 8. President Assad along with his wife and three children fled the country before rebel forces could reach him. He has been granted asylum in Moscow. His younger brother was tipped to succeed his father as President, died in a road accident.He was called back from London, where he was practising ophthalmologist, to succeed his father as President of Syria. In the initial months after taking over the Presidency in the year 2000 he was seen as a reformist and pro-people in sharp contrast to his father Hafez al-Assad's three-decade rule with iron hands. Once pro-democracy protests erupted in 2011, he followed the brutal tactics of his father to crush dissent. The conflict escalated into civil war and he was seen unleashing his military to blast opposition-held territories. All supporters of the Assad regime have considerably weakened their backing on account of the ongoing war they are engaged in.Russian forces have a challenging battle in Ukraine. Owing to the high level of causalities of soldiers in the battle, Russia has withdrawn its forces from Syria partially and is even further recruiting foreign nationals in the force to keep the war going, which has already been continuing for a quarter to three years. Hamas's terror attack on Israel on October 7, 2023 and Israel's response to Gaza opened several dimensions of the West Asia conflict.Iran's supported terror groups like Hezbollah in Lebanon, and Houthis in Yemen have denounced Palestinians suffering in Gaza on account of Israeli bombardment and it opened additional fronts for Israel in the conflict. This has also weakened Iran and Hezbollah to provide adequate support to Assad's regime. In addition, 13 years of Syrian civil war has exhausted the Syrian Army. Owing to the corruption in the bureaucratic and political circle of the Syrian government, and the series of Western sanctions, the economy has been hardly afloat. Further President Erdogan in Ankara, is facing the heat on account of three million Syrian migrants living in Turkiye and more so because Syria dismisses his proposal for deportation of migrants alleging that his country has illegally occupied Syrian areas along the border.There was an option for Assad to join the Arab League last year, but he did not accept making Arab nations also opposed to him. Earlier with the help of Iran and Russia, he had survived the Arab Spring Rebellion against him, which originated in Tunisia in 2011. The next question is about the future of Syria. Hayat Tahrir al-Sham (HTS) is a Sunni Islamist militant group, that played an important role in the Syrian civil war. It is this group that has led other rebel groups to occupy Damascus.The US, UK and UN have designated it as a terrorist organisation. A bounty of $10 million was on its chief Abu Mohammad al-Golani's head. UK has indicated lifting the ban on HTS if it delivers on promises like protecting minorities and people's rights. Turkiye has backed some other rebel groups in the Syrian civil war, which do not have good ties with HTS. US-backed Kurdish YPG militia has established control in Syria's northeast, also known as the Kurdish democratic union party (PYD) does not enjoy good and workable relations with HTS. There are separate rebels in Syria's southwest. It is quite difficult for all the groups to come together and be partners in Syria's new regime. 900 strong military men are maintained by the US in northeastern Syria. The US has maintained this presence in the name of countering ISIS, but its actual goal was the regime change in Syria. The US has now emerged clear winner. As rebels have asserted control over Syria and its capital Damascus, uncertainties remain about the future of the country. The first day was marked by arsenals, looting of shops and banks, and emptying prisons followed by a night curfew, but the second day saw normalcy slowly returning to the capital and other cities. The main rebel commander al-Golani met Assad's PM Mohammad Jalali and Vice President Faisal Mekdad to install a transitional government in Syria. Further, Golani has announced publicly that they would bring out a list of government officials responsible for torturing the citizens.In the meantime, there have been air strikes in Syria by Israeli, US and Turkey forces to protect each of their interests. Iran and Russia have suffered major setbacks with the fall of Assad's government.Both countries have lost their key allies. As Sunni Islamic groups are going to be in control of Syria, Iran a predominantly Shia population is more vulnerable to Israeli attacks. When rebel forces took control of Aleppo about a week earlier, both Iran and Russia could not extend adequate defence leading to the fall of even Damascus. Iran was exposed in recent Israeli direct attacks, and Hezbollah was also decimated, no significant support came from Assad. In recent months, Assad's Syria and Iran could not support each other when exigencies arose. Syria is the only state that had joined Iran's 'Axis of resistance' against the US and Israel.The axis has become weak; even Hezbollah's downfall could not be prevented. Hezbollah has signed a ceasefire deal with Israel ahead of any Gaza deal. The action of the state of Iran and the Iranian Revolutionary Guards Corps (IRGC) to defend Assad did not go well with the people of Iran. It had political and economic costs. The fall of Assad sends a disturbing signal to Iran's supreme leader Ayatollah Khamenei, who now understands that the axis of resistance can no longer protect the allies. Assad's fall has also emboldened opposition groups in Iran. Besides these, women are



protesting for their rights.All these may lead to regime change in Iran too. If the Supreme Leader realigns himself with the US by reviving/ softening its stand on the 2015 nuclear deal, then regime change in Iran can be avoided. The last two weeks of violence that culminated in Assad's fleeing Syria, also saw the Shia population enthusiastically taking measures to secure the tomb of Sayyeda Zainab, the daughter of Hazrat Ali and Fatima and granddaughter of Prophet Muhammad. This holy site signifies great importance for Shia Muslims worldwide. To guarantee the security of this precious shrine, Shias from Iran, Iraq and Pakistan are also moving to Syria. The shrine is located in al-Sitt, south Damascus.Since 1979 Iranian government has provided financial support for the management of the shrine. Several Shia scholars and celebrities are buried in the shrine and surrounding cemeteries. Since 2012 the town has been under attack from armed militants in neighboring Sunni towns. Many Shia families were driven out of their homes in southern Damascus.Rockets landing on random places was quite common. Sunni Muslims comprise 74 per cent of Syria's population, whereas Shias are only 3per cent. Shias hold quite a strong sentiment for the shrine; the issue can be a potential flash point between the two sects and would also determine the rivalry between rebel groups. Will Syria's transition to democracy be smooth? It is possible only when different rebel groups learn to share power.

# For Joe Biden it is family first

Biden's decision to pardon his son is rooted in political and emotional complexities, with far-reaching implications for presidential clemencyLast week, Americans and people worldwide were stunned by the news that President Joe Biden pardoned his son, Hunter Biden. This clemency controversy was significant because Hunter Biden, a family member, contributed to the debate surrounding the pardon. The pardon ensures that Hunter will not be sentenced for his alleged crimes and will not go to prison.The judges handling his cases will likely cancel the sentencing hearings scheduled for December 12 for the gun case and December 16 for the tax case. Also, the President is no longer running for office. He made his no-pardon pledge before dropping out of the June presidential race. Presidential pardons in the United States have often sparked controversy; however, some decisions—such as President Biden pardoning his son—have led to more criticism than others. Constitutionally, the President can grant pardons, a power previous presidents have used.Traditionally, US presidents dole out pardons as they leave office.However, Joe Biden's 'complete and unconditional' pardon of his son adds a layer of complexity and public scrutiny to the issue, a historical context that is important for the public to understand. It is important to understand why Joe Biden acted as he did. Joe Biden has faced many difficulties in his life.He has faced significant personal challenges. He was caught between saving his son and the



public criticism. Everyone knows that he is loyal to his family. His baby daughter and first wife died in a car accident, which also injured his sons, Beau and Hunter. Biden wanted Beau to become President, but Beau sadly died from brain cancer in 2015. This focus on the Biden family's struggles aims to create empathy from the public. According to the American media, Biden's second wife persuaded Joe to make a final decision.The public reaction to the Presidential pardon is both critical and supportive. While some think it is fair, others consider it not justified. This mixed reaction from the public, as well as from Biden's party colleagues, adds a layer of complexity to the issue. Presidents from both parties have used their pardon power, which has raised eyebrows.George Washington used the power to pardon some people. Presidents often use their pardon powers for friends and allies. A controversial case was former President Richard Nixon, who Gerald Ford pardoned on September 8, 1974. Nixon faced possible prosecution for the Watergate scandal.In late 1992, President George H W Bush pardoned six men implicated in the Iran-contra affair, including former Defense Secretary Weinberger. Bill Clinton, who, despite stating he would not, pardoned his half-brother Roger for past cocaine charges. Similarly, Donald Trump pardoned his son-in-law Jared Kushner's father for tax evasion and for retaliating against a cooperating witness.

**Both had already served their prison sentences.**

During the latter part of his first term, Trump issued pardons to various individuals who had engaged in wrongdoing. A relieved Hunter said in a statement, "I have admitted and taken responsibility for my mistakes during the darkest days of my addiction — mistakes that have been exploited to publicly humiliate and shame me and my family for political sport." The case against Hunter Biden has spanned several years, involving allegations of tax crimes and gun fences. He was convicted in June and pleaded guilty to tax evasion in September. Biden said Hunter was 'selectively and unfairly prosecuted' and pointed out that the charges were politically motivated. The immediate impact of the pardon is that it makes it harder for Democrats to criticise Trump.Also, it has given Trump a chance to pardon people charged with the January 6 events. Biden's change of heart after initially declaring he would not pardon Hunter had his reasons. One of them was his wife, who persuaded Biden to do so.He stated Hunter was singled out only because Hunter was his son. President Biden has pardoned 25 individuals, none directly connected to him. Typically, presidents approve several clemency requests toward the end of the r terms. Still, The pardon "damages the public's trust in the presidency. President Bill Clinton signed 140 pardons on January 20, 2001—his final day in office. Many lawmakers are worried about the potential bad precedent for the future.One way of solving the problem could be to amend the Constitution. Still, it is a lengthy process, and neither party has the number to carry it through in Congress. The critics argue it could set a dangerous precedent and erode public trust in the justice system. Recent Supreme Court rulings have made it more difficult to charge a president for actions taken while in office. They limit the avenues for holding a president accountable for any potential misuse of the pardon power. After Hunter's clemency, President Biden is considering granting broad pardons to protect his aides and officials. White House Press Secretary Karine Jean-Pierre stated that before leaving the White House, Biden plans to issue additional Pdonss. However, in his second term, Trump declared he would pardon the 2021 clash in Congress while Biden took the oath. Trump must be careful before doling out Presidential pardons if they respect public opinion.

# Amid Debate Over Bengaluru Techie Case, SC's 8-Point Guide To Alimony

The Supreme Court has issued an eight-point guideline to determine alimony amounts, sparking discussions in the wake of Bengaluru-based techie Atul Subhash's tragic suicide.Atul, originally from Bihar, accused his wife Nikita Singhania and her family of harassment and extortion in an 80-minute video and a 24-page suicide note. He alleged they filed multiple legal cases against him and his family to demand exorbitant settlements.A bench comprising Justice Vikram Nath and Justice PV Varale detailed factors to be considered while determining alimony, which include: Social and economic status of both spouses.Basic needs of the wife and children.Employment and qualifications of both parties.Income, property, and living standards of the wife during her marital stay.Whether the wife left employment for family responsibilities.Legal expenses for a non-working wife. Husband's financial capacity and responsibilities post-alimony.The court emphasized the balance between ensuring a fair standard of living for the wife and not overburdening the husband.Dowry Law Misuse Observations: In a separate case, a bench led by Justices BV Nagarathna and N Kotiswar Singh dismissed a dowry case, acknowledging that such laws are sometimes exploited for personal vendettas.Atul married Nikita in 2019 after meeting on a matchmaking platform. They had a son in 2020. Atul alleged Nikita's family frequently demanded large sums of money, starting at Rs 1 crore and later escalating to ?3 crore. He claimed Nikita left their Bengaluru home with their son in 2021 after he refused to pay.In his note, Atul criticized the justice system and pleaded for fairness, writing "Justice is Due" on every page. His case has reignited debates over the misuse of dowry laws and the pressures faced by individuals in such disputes.The tragedy serves as a grim reminder of the complexities surrounding marital disputes and the need for balanced legal interventions.



# Bengaluru Techie Suicide: Amid Public Outcry, Accenture Locks Its X Profile




Accenture has restricted its profile on X following public demands to dismiss Nikita Singhania after her ex-husband, Atul Subhash, took his own life. Subhash left a 24-page note detailing alleged emotional distress caused by marital issues and harassment from his wife, her family, and a judge. This incident has sparked a significant online backlash against Accenture.Social media users have flooded Accenture's posts with calls for Singhania's dismissal. One user questioned how many more men would suffer due to false accusations by their wives, urging the government to amend laws that currently favour women. Another user accused the IT company of not taking action against Singhania.In 2022, Singhania filed a complaint in Jaunpur, Uttar Pradesh, where her family resides. She accused Subhash and his family of dowry harassment and assault. The complaint included charges under the Dowry Prohibition Act and sections of the Indian Penal Code related to cruelty and intimidation.Singhania claimed that after marrying Subhash on April 26, 2019, she was harassed by his family over the dowry provided. They allegedly demanded an additional Rs 10 lakh. She reported physical and mental abuse when she refused to comply with these demands.Subhash's suicide note countered these allegations. He found the claim of demanding Rs 10 lakh laughable given his salary as an AI professional was Rs 40 lakh annually when Singhania left in 2021, increasing to Rs 80 lakh later. He questioned why someone earning such amounts would demand Rs 10 lakh.Public Reaction and Company ResponseThe public reaction has been intense, with many criticising Accenture for not suspending Singhania amid the controversy. A user suggested that locking their profile was insufficient and that suspending her could have Subhash also addressed accusations of physical abuse in his note. He argued that if he had indeed beaten Singhania as claimed, there would be visible evidence or witnesses like household staff to corroborate it. He noted the absence of any such proof presented by her.The legal proceedings initiated by Singhania involved multiple charges beyond dowry harassment. These included cruelty by husband or relatives, assault, and criminal intimidation under various sections of the Indian Penal Code.The situation remains complex with both parties presenting conflicting narratives about their troubled marriage. The case highlights ongoing debates about gender bias in legal systems concerning marital disputes in India.

# We Said Manipur, He Thought Kareena Kapoor: Congress Takes Potshot At PM Modi




The Congress on Thursday criticized Prime Minister Narendra Modi for meeting Bollywood's Kapoor family, alleging misplaced priorities during a time of crisis.Taking a jab at the Prime Minister, Congress leader Pawan Khera remarked, "We said Manipur, he thought Kareena Kapoor."The Kapoor family met PM Modi in Delhi on December 10 ahead of the Raj Kapoor 100 Film Festival, an event commemorating the centenary of the legendary filmmaker Raj Kapoor, who passed away in 1988. The meeting saw Kareena Kapoor Khan, Saif Ali Khan, Ranbir Kapoor, Alia Bhatt, Neetu Kapoor, Karisma Kapoor, and other family members engaging with the Prime Minister to discuss the upcoming celebration of Raj Kapoor's legacy. Kareena Kapoor Khan shared pictures from the meeting, showing an elated Kapoor clan posing with the Prime Minister. Notably, the photographs captured moments of Saif Ali Khan and Ranbir Kapoor in conversation with PM Modi.One of the standout moments from the meeting was Kareena's request for an autograph from PM Modi for her sons, Taimur and Jeh. The Prime Minister graciously signed "Tim and Jeh" on a piece of paper, a gesture that received appreciation from fans on social media.Kareena also expressed her gratitude in a heartfelt post, saying, "We are deeply humbled and honoured to have been invited by the Honourable Prime Minister, Shri Narendra Modi, to commemorate the extraordinary life and legacy of our grandfather, the legendary Raj Kapoor. Your warmth, attention, and support in celebrating this milestone meant the world to us."The Raj Kapoor 100 Film Festival is scheduled to take place from December 13 to 15, 2024. The festival will feature 10 iconic Raj Kapoor films screened across 40 cities and 135 cinemas, with tickets priced at Rs 100.Kareena highlighted the importance of the event, stating, "As we celebrate 100 glorious years of Dadaji's artistry, vision, and contribution to Indian cinema, we honour the timeless impact of his legacy, which continues to inspire us and generations to come."Meanwhile, critics have pointed out that the Prime Minister's engagement with Bollyw ood comes at a time when Manipur continues to grapple with violence. Ethnic clashes between the Imphal Valley-based Meitei community and the hill-based Kuki-Zo groups have been ongoing since May 3, 2023, following a 'Tribal Solidarity March' protesting the Meitei community's demand for Scheduled Tribe (ST) status.The violence has left 258 people dead and thousands homeless, with sporadic unrest continuing to plague the region. Congress leaders have accused the government of neglecting the crisis in Manipur while prioritizing celebratory events and photo-ops.As the nation debates the Prime Minister's choices, the juxtaposition of the Kapoor family meeting and the ongoing unrest in Manipur has stirred significant political discourse.

# Delhi Polls: AAP Govt Launches 'Mahila Samman Yojana' With ?1000 Monthly Assistance for Women



On Thursday, Arvind Kejriwal, the leader of the Aam Aadmi Party (AAP), made a significant announcement regarding the approval of the Mahila Samman Yojana by the Delhi cabinet. This new scheme is set to empower women in the national capital by providing them with a monthly financial aid of ?1,000. This move comes as the city gears up for the upcoming Delhi assembly elections, anticipated to take place in February next year. While the Election Commission of India has yet to declare the exact dates, the current assembly's tenure in Delhi is due to conclude on February 23, 2025.The AAP, under Kejriwal's leadership, is aiming for a hat-trick of electoral victories in Delhi, following its remarkable performances in the 2015 and 2020 assembly elections. The party secured an overwhelming majority by winning 67 seats in 2015 and 63 seats in 2020, out of the total 70 seats.With the introduction of the Mahila Samman Yojana, the government demonstrates its continued focus on women's welfare and empowerment, echoing its previous commitment as outlined in the 2024-25 budget announcement. This earlier announcement introduced the 'Mukhyamantri Mahila Samman Yojana,' promising ?1,000 monthly assistance to eligible women and allocated a budget of ?2,000 crore for its implem entation.However, the scheme's progress encountered hurdles due to budgetary constraints raised by the Finance department, indicating a potential bureaucratic slowdown. Despite these challenges, the AAP government's decision to approve the Mahila Samman Yojana reflects its dedication to supporting women in the capital.This development is part of the broader narrative of the AAP's governance and electoral strategy, focusing on welfare schemes and social support systems to garner support among Delhi's voters. As the city prepares for another electoral battle, the implementation of the Mahila Samman Yojana will be closely watched by constituents and political analysts alike, marking a significant step in the government's efforts to enhance the lives of women across Delhi.







# అతనిపైనే.. వెయ్యి కోట్ల ఆశ..



ఇండియన్ బాక్సాఫీస్ హిస్టరీలో 1000 కోట్ల క్లబ్ కలెక్షన్స్ ఎక్కువ సార్లు అందుకున్న ఇండస్ట్రీగా టాలీవుడ్ ఉంది. టాలీవుడ్ నుంచి 'బాహుబలి 2', 'ఆర్ఆర్ఆర్', 'కల్కి2898ఏడీ', 'పుష్ప 2' చిత్రాలు ఈ క్లబ్ లో చేరాయి. బాలీవుడ్ నుంచి షారుఖ్ ఖాన్ 'పఠాన్', 'జవాన్' సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరాయి. అలాగే అమీర్ ఖాన్ 'దంగల్' కూడా 1000 కోట్ల క్లబ్ లో చేరింది. శాండిల్ వుడ్ నుంచి 'కేజీఎఫ్ చాప్టర్ 2' ఈ క్లబ్ లో చేరిపోయింది.ఇండియన్ బాక్సాఫీస్ మార్కెట్ ని కొంత వరకు ప్రభావితం చేసే కోలీవుడ్ ఇండస్ట్రీకి మాత్రమే ఈ 1000 కోట్ల కలెక్షన్స్ అనేది అందని ద్రాక్షగా ఉంది. 'భారతీయుడు 2', 'కంగువా' మూవీతో ఆ ఫీట్ అందుకుంటారని అనుకున్నారు. కానీ అంచనాలు తలక్రిందులయ్యాయి. కోలీవుడ్ కి ఇప్పుడు ఉన్న ఒకే ఒక్క హోప్ లోకేష్ కనగరాజ్. టాలీవుడ్ లో రాజమౌళి, సుకుమార్ తర్వాత ఆ స్థాయిలో టాలెంట్ ఉన్న డైరెక్టర్ గా లోకేష్ కి పేరుంది. ఈ జెనరేషన్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే కథలతో లోకేష్ వరుస సక్సెస్ లు అందుకుంటున్నారు.'ఖైదీ' నుంచి 'లియో' వరకు వచ్చిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ గానే నిలిచాయి. 'లియో' మూవీ 600ం కోట్ల వరకు వచ్చి ఆగిపోయింది. అతని కథలకి పాన్ ఇండియా అప్పీల్ అయితే ఉంటుంది. కానీ 1000 కోట్ల క్లబ్ లో చేరలేకపోవడానికి క్యాస్టింగ్ బలమైన కారణం అనే మాట వినిపిస్తోంది. టాలీవుడ్ కి ప్రభాస్, అల్లు అర్జున్ లాంటి పాన్ ఇండియా స్టార్స్ ఉన్నారు. వీరితో సినిమాలు పడితే 1000 కోట్లు గ్యారెంటీ అనే టాక్ పబ్లిక్ లోకి వెళ్ళిపోయింది.లోకేష్ కి ఇలాంటి పాన్ ఇండియా స్టార్స్ లేరు. లియో సినిమాపై అంచనాలు భారీగా ఉన్న హీరో విజయ్ కి నార్త్ లో పెద్దగా మార్కెట్ లేకపోవడం ఆ మూవీ భారీ కలెక్షన్స్ అందుకోలేకపోయింది. అయితే లోకేష్ కనగరాజ్ చేతిలో ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ ఉన్న సూపర్ స్టార్ రజినీకాంత్ ఉన్నారు. ఆయనతో 'కూలీ' సినిమాని లోకేష్ చేస్తున్నారు. ఈ సినిమా మీద అంచనాలు పెంచగలిగితే కచ్చితంగా 1000 కోట్ల క్లబ్ లో చేరడం ఖాయం అని అనుకుంటున్నారు.ఒక వేళ 'కూలీ' సినిమా ఆ క్లబ్ లో చేరకపోతే లోకేష్ కనగరాజ్ ప్రభాస్ తో మూవీ చేసేంత వరకు కోలీవుడ్ ఇండస్ట్రీ ఎదురుచూడాల్సిందే. తమిళ్ ఆడియన్స్ కి ఒక బ్యాడ్ అలవాటు ఉంది. తమిళ్ డైరెక్టర్ అయిన కూడా తమ తమిళ్ హీరోలతో మూవీస్ చేస్తేనే భారీ సక్సెస్ లు ఇస్తారు. ఇతర భాష హీరోలతో సినిమాలు చేస్తే తమిళ ఆడియన్స్ పెద్దగా ఆసక్తి చూపించరు. ఈ విషయం చాలా సార్లు ప్రూవ్ అయ్యింది. అయితే అక్కడి ఆడియన్స్ కూడా ఇతర భాష హీరోలని స్వాగతిస్తే ప్రభాస్, మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి స్టార్స్ తో కోలీవుడ్ దర్శకులు కూడా పాన్ ఇండియా మార్కెట్ లో సత్తా చాటే ఛాన్స్ ఉంటుంది. మరి కోలీవుడ్ కు మొదటి 1000 కోట్లు అందించే హీరోగా ఎవరు నిలుస్తారో చూడాలి.

# ఐసీసీ టెస్టు ర్యాంగింగ్స్ విడుదల.. విరాట్, రోహిత్ ఇక రిటైర్మెంట్ తీసుకోవాల్సిందేనా?




ఐసీసీ టెస్టు బ్యాటర్ల కొత్త ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. ఈసారి ఇంగ్లండ్ జట్టు యువ స్ట్రైకర్ హ్యారీ బ్రూక్ దిగ్గజాలను అధిగమించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అది కూడా కేవలం 27 నెలల్లోనే కావడం విశేషం.ఐసీసీ టెస్టు బ్యాటర్ల కొత్త ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. ఈసారి ఇంగ్లండ్ జట్టు యువ స్ట్రైకర్ హ్యారీ బ్రూక్ దిగ్గజాలను అధిగమించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అది కూడా కేవలం 27 నెలల్లోనే కావడం విశేషం. 2022లో టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన హ్యారీ బ్రూక్ కేవలం 23 మ్యాచ్‌ల్లోనే 2280 పరుగులు చేశాడు. 8 సెంచరీలు, 10 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ అద్భుత ప్రదర్శనతో 898 పాయింట్లు సాధించిన బ్రూక్ టెస్టు క్రికెట్‌లో నంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.2022లో టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన హ్యారీ బ్రూక్ కేవలం 23 మ్యాచ్‌ల్లోనే 2280 పరుగులు చేశాడు. 8 సెంచరీలు, 10 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ అద్భుత ప్రదర్శనతో 898 పాయింట్లు సాధించిన బ్రూక్ టెస్టు క్రికెట్‌లో నంబర్ 1 బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.ఈ జాబితాలో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ మొత్తం 897 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అలాగే, న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ 812 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు.ఈ జాబితాలో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ మొత్తం 897 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అలాగే, న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ 812 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు.టీమ్ ఇండియా యువ స్ట్రైకర్ యస్సవ్ జైస్వాల్ 4వ స్థానంలో నిలిచాడు. మొత్తం 811 పాయింట్లతో టాప్-5లో చోటు దక్కించుకున్న ఏకైక భారత బ్యాట్స్‌మెన్ జైస్వాల్ కావడం విశేషంటీమ్ ఇండియా యువ స్ట్రైకర్ యస్సవ్ జైస్వాల్ 4వ స్థానంలో నిలిచాడు. మొత్తం 811 పాయింట్లతో టాప్-5లో చోటు దక్కించుకున్న ఏకైక భారత బ్యాట్స్‌మెన్ జైస్వాల్ కావడం విశేషంఅడిలైడ్ టెస్టులో భారీ సెంచరీ సాధించిన ట్రావిస్ హెడ్ ఈసారి 6 స్థానాలు ఎగబాకాడు. దీని ప్రకారం, కొత్త టెస్ట్ ర్యాంకింగ్ జాబితాలో, అతను 781 పాయింట్లతో 5వ స్థానాన్ని ఆక్రమించాడు.అడిలైడ్ టెస్టులో భారీ సెంచరీ సాధించిన ట్రావిస్ హెడ్ ఈసారి 6 స్థానాలు ఎగబాకాడు. దీని ప్రకారం, కొత్త టెస్ట్ ర్యాంకింగ్ జాబితాలో, అతను 781 పాయింట్లతో 5వ స్థానాన్ని ఆక్రమిం చాడు..శ్రీలంకకు చెందిన కమిందు మెండిస్ (759) ఆరో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికాకు చెందిన టెంబా బావుమా (753) ఏడో స్థానంలో ఉన్నారు. న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ (729) ఎనిమిదో స్థానంలో ఉన్నాడు..శ్రీలంకకు చెందిన కమిందు మెండిస్ (759) ఆరో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికాకు చెందిన టెంబా బావుమా (753) ఏడో స్థానంలో ఉన్నారు. న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ (729) ఎనిమిదో స్థానంలో ఉన్నాడు.టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. మొత్తం 724 పాయింట్లతో టాప్-10లో చోటు దక్కించుకున్న రెండో టీమిండియా ప్లేయర్ పంత్. పాకిస్థాన్‌కు చెందిన సౌద్ షకీల్ (724) పదో స్థానాన్ని ఉన్నాడు. విరాట్ కోహ్లి ఆరు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. రోహిత్ 31వ ర్యాంక్‌లో నిలిచాడు. టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. మొత్తం 724 పాయింట్లతో టాప్-10లో చోటు దక్కించుకున్న రెండో టీమిండియా ప్లేయర్ పంత్. పాకిస్థాన్‌కు చెందిన సౌద్ షకీల్ (724) పదో స్థానాన్ని ఉన్నాడు. విరాట్ కోహ్లి ఆరు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. రోహిత్ 31వ ర్యాంక్‌లో నిలిచాడు.

## మారని ఆ యంగ్ ప్లేయర్ తీరు.. మళ్లీ లైవ్ మ్యాచ్‌లో గొడవ.. ఈ సారి స్నేహితుడితోనే

ఈ భారత దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని చాలా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ టోర్నీలో చివరి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో ఇద్దరు ఆటగాళ్లు గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఇద్దరు ఆటగాళ్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అంపైర్ వారికి నచ్చజెప్పి వివాదాన్ని సద్దుమణిగించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.సయ్యద్ ముస్తాక్ అలీ ఢిల్లీ ఇన్నింగ్స్‌లో ఈ ఘటన జరిగింది. నిజానికి ఢిల్లీ ఇన్నింగ్స్‌లో ఉత్తరప్రదేశ్ ఆటగాడు నితీష్ రాణా బౌలింగ్ చేస్తున్నాడు. కాగా ఢిల్లీ కెప్టెన్ ఆయుష్ బదోని క్రీజులో ఉన్నాడు. అతను నితీష్ ఓవర్లో షాట్ ఆడాడు. ఒక పరుగుతో నాన్ స్ట్రైక్ చేరుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరు ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. నితీష్ రాణానే గొడవకు దిగినట్లు వీడియోలో కనిపిస్తుంది. అంపైర్ జోక్యం చేసుకుని సమస్యను సద్దుమణిగించారు.ఆయుష్ బడోని, నితీష్ రాణా అప్పట్లో

# సాయి పల్లవి ఫుల్ సీరియస్.. ఏమైంది?

స్టార్ హీరోయిన్ సాయి పల్లవి ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వరుస సినిమాల్లో నటిస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. రీసెంట్ గా అమరన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. దివంగత మేజర్ ముకుంద వరదరాజన్ బయోపిక్ గా వచ్చిన ఆ సినిమాలో సాయి పల్లవి తన నటనతో అందరినీ ఫిదా చేశారు. తన నేచురల్ యాక్టింగ్ తో ఓ రేంజ్ లో ఆకట్టుకున్నారు.ఇప్పుడు తండేల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్యతో పాటు సాయి పల్లవి లీడ్ రోల్ లో నటిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీన విడుదల కానుంది. మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన సాయి పల్లవి లుక్స్, గ్లింప్స్ వేరే లెవెల్ లో ఉన్నాయి. మంచి రెస్పాన్స్ ను సొంతం చేసుకుని సత్తా చాటాయి.తండేల్ లో డీగ్లామర్ రోల్ చేస్తున్న సాయి పల్లవి.. అదే సమయంలో బాలీవుడ్ రామాయణలో సీతగా నటిస్తున్నారు. ఇప్పటికే సాయి పల్లవి లుక్స్ లీక్ అయిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఆ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు.అయితే రామాయణ మూవీ కోసం సాయి పల్లవి తన అలవాట్లు మార్చుకున్నారని కోలీవుడ్ కు చెందిన ఓ మీడియా సంస్థ రీసెంట్ గా వార్త ప్రచురించింది. మాంసాహారం మానివేశారని అందులో తెలిపింది. ఏ హోటల్ లో కూడా ఆమె తినడం లేదని, అంతే కాకుండా విదేశాలకు వెళ్లినప్పుడు వంట వాళ్లను తీసుకువెళ్తున్నారంటూ తమ కథనంలో వెల్లడించింది. దీంతో సాయి పల్లవి ఫుల్ సీరియస్ అయ్యారు. గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఎలాంటి ఆధారం లేకుండా పోస్టులు పెడితే ఇకపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఎంత పెద్ద సంస్థ అయినా లీగల్ యాక్షన్ ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. తనపై ఎన్నో సార్లు రూమర్స్ వచ్చాయని, కానీ అలా వచ్చిన ప్రతిసారి కూడా తాను మౌనంగా ఉన్నట్లు గుర్తు చేశారు. దీంతో రూమర్స్ ను తెగ స్ప్రెడ్ చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు రెస్పాండ్ అవ్వాల్సిన టైమ్ వచ్చిందని చెప్పారు. తనకు సంబంధించి ఎలాంటి నిరాధారమైన వార్త ప్రచురించినా.. చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సాయి పల్లవి తెలిపారు. సినిమా రిలీజులు, యాడ్స్, కెరీర్.. ఏ విషయంలోనైనా యాక్షన్ తీసుకుంటానని వెల్లడించారు. ఇన్నాళ్లు సహించానని, ఇక సహించనని తెలిపారు. ప్రస్తుతం సాయి పల్లవి పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.



# తారక్-బన్నీ మధ్యలో చరణ్ పై ఒత్తిడి!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' పాన్ ఇండియాలో ఎంత్త పెద్ద విజయం సాధించిందో చెప్పాల్సిన పనిలేదు. 'దేవర' విజయంతో రాజమౌళి సెంటిమెంట్ ని సైతం తారక్ బ్రేక్ చేసాడు. 'ఆర్ ఆర్ ఆర్' తర్వాత తారక్ కి పాన్ ఇండియాలో సోలో గా వచ్చిన సక్సెస్ అది. అటుపై 'పుష్ప-2' రూపంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరో భారీ పాన్ ఇండియా అందుకున్నాడు. ఇటీవల రిలీజ్ అయిన ఈ సినిమా భారతీయ చిత్ర పరిశ్రమలోనే సరికొత్త రికార్డులు నమోదు చేసింది.అంచనాలను మించి సంచలనాలు అయిన చిత్ర మిది. అంతకు ముందు 'పుష్ప' తో నార్త్ బెల్ట్ లో పాగా వేసిన బన్నీ రెండవ భాగంతో ఏకంగా ఖాన్ లు ..కపూర్ లనే పక్కకు నెట్టేసాడు. 'పుష్ప-2' నార్త్ బ్లాస్టింగ్ చూసి అక్కడ హీరోలకే దిమ్మ తిరిగిపోతుంది. సరిగ్గా ఇలాంటి సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ రణ్ నటిస్తోన్న 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. శంకర్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రంపై అంచనాలు బాగానే ఉన్నాయి.కానీ అవి సంచలనాలు అవుతాయా? అన్నదే తేలాల్సి ఉంది. చాలా కాలంగా శంకర్ కి సరైన విజయాలు పడలేదు. దీనికి తోడు ఆయన గత చిత్రం 'ఇండియన్ -2' ఘోర పరాజయం కూడా వెంటాడుతుంది. ఇలాంటి సందర్భంలో రామ్ చరణ్ ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఇది అతడిని తీవ్ర ఒత్తిడికి గురి చేసే అంశం. అన్నింటని మించి చరణ్ సోలోగా కొట్టాల్సిన సమయం ఇది. గత సినిమా 'ఆర్ ఆర్ ఆర్' విజయం అన్నది తారక్ తో షేరింగ్ మాత్రమే. అది అతడి సోలో సక్సెస్ కాదు.పాన్ ఇండియాలో ఆ సినిమా ఓ గుర్తింపును తీసుకొచ్చింది. అంతకు ముందు బాలీవుడ్ లో రీమేక్ చేసిన 'జంజీర్' అట్టర్ ఫ్లాప్ అయింది. ఆ తర్వాత మళ్లీ హిందీలో చరణ్ సినిమాలు రిలీజ్ అవ్వలేదు. దీంతో 'గేమ్ ఛేంజర్' ఇప్పుడా లెక్కలన్నింటిని సరి చేయాల్సి ఉంది. చరణ్ సోలోగా పాన్ ఇండియా సక్సెస్ అందుకుని కాలర్ ఎగరేయాల్సిన సమయం ఇది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM